## మేడ్చల్ రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి


మేడ్చల్‌లో రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త : మేడ్చల్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్ బ్రిడ్జిని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులు జరుగకపోవడానికి గల కారణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ నవీన్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త



# కొత్త లీజులు ఎక్కడ?

-ఖజానాకు గండికొడుతున్న ఖనిజ వ్యాపారులు
-దర్జాగా ఖనిజసంపద తరలింపు
-రైతుల పొలాల్లో బడాబాబుల తవ్వకాలు
-సుద్ద భూములకు పరిహారం ఇవ్వకుండా దాటవేత

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో ఖనిజాల తవ్వకాలు అక్రమంగా సాగుతున్నాయి. లీజులు లేకుండా సుద్ద, నాపరాయి తవ్వకాలు జరుపుతున్నారు. రాయల్టీ ఎగ్గొట్టి దర్జాగా రవాణా చేస్తూ వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు. ఫలితంగా సర్కారు ఖజానాకు భారీగా గండి పడుతున్నది. గత ఐదారేండ్లుగా ప్రభుత్వ గనుల్లో లీజులు ఇవ్వడం లేదు. పట్టా భూములకూ సకాలంలో లీజులు రావడం లేదు. గతంలో పొందిన లీజుల పేరిట కొత్త గనులు తవ్వుకుంటున్నారు. తాండూరు మండలం కరణ్‌కోట, ఓగీపూర్, బాస్పల్లి, సంగెంకలాన్, మల్కాపూర్, బషీరాబాద్ మండలం ఎక్మాయి, జీవన్గి, క్యాద్గిరా గ్రామాలతో పాటు, బంట్వారం, కొడంగల్ మండలాల్లో పలు గ్రామాలలో నాపరాయి గనులు ఉన్నాయి. సుద్దకు డిమాండ్ ఉన్న పెద్దేముల్ మండలం మారేపల్లి, రుద్రారం, నర్సాపూర్, ధారూరు మండలం తరిగోపుల, పూడూరు మండలం అంగడిచిట్టెంపల్లి, మోమిన్‌పేట పరిసరాలలో గనులు విస్తరించాయి. తొర్మామిడి, బంట్వారం, మర్పల్లి, మాదిరెడ్డిపల్లి, గిరిగేట్‌పల్లి తదితర గ్రామాలలో ల్యాటరైట్, పరిగి ప్రాంతంలో గ్రనైట్ లభ్యమవుతోంది. రాష్ట్ర గనులు భూగర్భవనరులశాఖ ద్వారా ఈ గనులన్నింటికీ కలిపి 100 వరకు లీజులు ఉంటాయని సమాచారం. జిల్లాలో నిరుడు ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు లీజులు, రాయల్టీ రూపంలో రూ.87 కోట్ల ఆదాయం సమకూరుతోంది. మార్చి 31 నాటికి మరో 10 కోట్ల రూపాయలు సమకూరుతాయని అంచనా. అయితే, ఆఫ్‌లైన్ ద్వారా రాయల్టీ పొందుతూ ఖజానాకు గండి కొడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. శ్లాబ్ సిస్టమ్ ద్వారా అనుమతులు పొందుతూ ఒక రాయల్టీపై మూడు రెట్లు అదనంగా రవాణా చేస్తున్నారు. ఈ విధానం వల్ల ఖజానాకు సుమారు రూ.20 కోట్ల ఆదాయం రావడం లేదని అంటున్నారు. జనవరి 23 నాటికి (నిన్నటికి) శ్లాబ్ విధానం గడువు ముగుస్తుంది. దీన్ని పొడగిస్తారా లేదా వేచి చూడాల్సిందే. పెద్దేముల్ మండలంలో లీజు ఒక చోట ఉంటే మరోచోట సుద్ద తవ్వకాలు జరిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు యోచిస్తున్నారని సమాచారం. రైతుల పేరిట ఉన్న పట్టా భూముల్లో నయానో బయానో ఇచ్చి సుద్ద తవ్వకాలు జరిపారు. గత ఐదారేళ్లుగా బడా బాబులు ఇదే తతంగాన్ని నడిపించారు. ఈ మండలంలో లీజులు కనీసం 10 కూడా లేవని సమాచారం. కానీ పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపి ఖజానాకు గండి కొడుతున్నారు. ఈ మండలంలో రాజకీయం ముసుగు ధరించి పెద్ద మనుషులు పేదల పేరిట ఉన్న భూముల్లో ఖనిజాలను దోచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల మైనింగ్ శాఖ అధికారులు పూర్తిస్థాయి దాడులు నిర్వహించలేదు. ఈ మండలంలో సమగ్ర సర్వే జరిపి తవ్వకాలపై ఆరా తీయాలని డిమాండ్లు వస్తున్నాయి. నేరుగా రైతుల వద్దకు వెళ్లి వారి పొలాలలో ఎవరు తవ్వకాలు జరిపారనే వివరాలు సేకరించాలని అంటున్నారు. ఈ మండలంలో ఎక్కువ మంది రాజకీయ నేతలే సుద్ద దందాలో ఉన్నారు. కానీ కేవలం ఇద్దరి పేరిటే లీజులు ఉన్నాయి. మిగిలిన వాళ్లు ఎలా దందా నిర్వహిస్తున్నారనే అంశం సందేహాస్పదంగా మారింది. రైతుల భూములను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకోకుండా అక్రమంగా తవ్వకాలు జరిపారు. దానివల్ల అధికారులు దాడులు నిర్వహిస్తే రైతులే బలి పశువులు అవుతున్నారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా తీసుకోవాలని అంటున్నారు. పేరుకు లీడర్లు.. చేసేదంతా అక్రమ వ్యాపారం అంటూ పెద్దేముల్ మండలానికి చెందిన ఓ సీనియర్ నేత మండిపడ్డారు. వారి వ్యవహారంపై ఆరా తీసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆఫ్‌లైన్‌కు చెక్ : మైనింగ్ ఏడీ శ్యాముల్ జాకోబ్**

ఆఫ్‌లైన్ ద్వారా గనుల రాయల్టీలకు ఇక చెక్ పెడతామని మైనింగ్ శాఖ జిల్లా సహాయ సంచాలకులు శ్యాముల్ జాకోబ్ స్పష్టం చేశారు. నేటితో ముగియనున్న శ్లాబ్ పద్ధతి మానుకోవాలని, ఇకపై వాటికి అనుమతులు ఇవ్వబోమని చెప్పారు. గతంలో మాదిరిగా మైన్స్ నుంచి రాయల్టీలు పొంది నాపరాయి పొందాలని సూచించారు. త్వరలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గనుల్లో పర్యటించి విచారణ జరుపుతారని తెలిపారు. ఎక్కడ అక్రమ మైనింగ్ జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్,జనవరి 23, ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలు, మండలాలు, మున్సిపాలిటీల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా 26న ఉదయం 8 గంటలకే పతాక ఆవిష్కరణ చేపట్టాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు పతాక ఆవిష్కరణ చేయాలని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై శకటాలు, స్టాల్స్ ు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు అందించే అసెట్స్ పంపిణీతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించెందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారంగా అందరినీ ఆహ్వానించాలని సూచించారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసేందుకు జాబితాను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారాక్ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

-చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ జనవరి23,ప్రభాతవార్త : కళ్యాణలక్ష్మీ,షాదీముబారాక్ పథకాల ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని ఈ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు.మంగళవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో తహసీల్దార్ నాగలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజురైయ్యారు. శంషాబాద్ మున్సిపల్ మండలంలోని ఒక్క వంద నాలుగు మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.....ఆడపిల్లల పెళ్లీళ్ల చేయడానికి తల్లిదండ్రుల కుటుంబ సభ్యులు ఎదొర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి,జట్పిటిసి నీరటి తన్విరాజు,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,వైస్ ఎంపిపి నీలం నాయక్,మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్,కౌన్సిలర్లు మేకల వెంకటేష్,చెన్నం అశోక్,అజయ్,శ్రీకాంత్ యాదవ్,లావణ్య శ్రీనివాస్ గౌడ్,రాణి యాదయ్య గౌడ్,పగడాల లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్,అమృతరెడ్డి,సర్పంచ్‌లు రమేష్ యాదవ్,సతీష్ యాదవ్ ,మాధవి యాదగిరి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

-స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు జడ్పీ చైర్‌పర్సన్ వినతి

-జిల్లా అభివృద్ధిపై ఇద్దరి నేతల భేటి


స్పీకర్‌ను కలిసిన జడ్పీ చైర్ పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త: జిల్లా పరిష్యత్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు ఇప్పించాలని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునితా మహేందర్‌రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.మంగళవారం స్పీకర్ నివాసంలో సునితారెడ్డి భేటి అయ్యారు.ఈ భేటిలో జిల్లా అభివృద్ధిపై ఇద్దరు నేతలు చర్చించారు.అలాగే జిల్లా పరిషత్ భవన నిర్మాణానికి అదనపు నిధులు ఇవ్వాలని కోరారు.సీఎం జిల్లా కాబట్టి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసిపనిచేస్తామని జడ్పీ చైర్ పర్సన్ తెలిపారు.దీనికి స్పీకర్ సానుకూలంగా స్పందించారు.జిల్లా అభివృద్ధి కోసం సీఎంను కలిసి నిధులు మంజూరీ చేయిస్తానని హమీఇచ్చారు.కార్యక్రమంలో దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,మోమిన్‌పేట్ మాజీ మార్కెట్ కమిటి చైర్మేన్ నరోత్తంరెడ్డిలు ఉన్నారు.

## జిల్లాలో నలుగురు ఎస్సైల బదిలీ

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో నలుగురు ఎస్సైలు బదిలీ అయ్యారని ఎస్పీ కోటిరెడ్డి మంగళవారం తెలిపారు. తాండూరు ఎస్సై ఎండి రావూఫ్ బొంరాస్‌పేటకు, అక్కడ పనిచేస్తున్న పీ. శంకర్ తాండూరుకు, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న శ్రీశైలం యాదవ్‌ను దౌల్తాబాద్‌కు, అక్కడ పని చేస్తున్న వీ.రమేష్‌ను హెడ్‌క్వార్టర్‌లో వెకెన్సీ రిజర్వు కింద బదిలీ చేశామని ఆయన వివరించారు. ఇలా ఉండగా త్వరలో మరికొంత మంది ఎస్సైలు బదిలీ కానున్నారు. సీఐలకూ స్థానచలనం తప్పదని సమాచారం.

## షాద్‌నగర్‌లో పట్టపగలే దొంగతనం...

షాద్‌నగర్, జనవరి 23, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామసమీపంలోని రాంనగర్ కాలనీలో మంగళవారం పట్టపగలే దొంగలు చోరీ చేశారు. ఇంటి యాజమాని రాజు తెలిపిన వివరాల ప్రకారం... పనిమీద బయటికి వెళ్లిన సమయంలో పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంట్లో దొంగతనం చేసినట్లు ఆయన మీడియాకు వివరించారు. 12 తులాల బంగారం, 90వేల నగదును దొంగిలించినట్లు బాధితుడు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంతో దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం యాజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


దొంగతనం చేసి చిందరవందరంగా పడేసిన వస్తువులు

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు స్థానికులకే ఇవ్వాలి

-విచారణ జరిపాలని జడ్పీ సమావేశంలో సభ్యుల ఆందోళన
-ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తామన్న జడ్పీచైర్మన్‌శరత్‌చంద్రారెడ్డి, కలెక్టర్ గౌతమ్
- లబ్ధిదారుల ఎంపికలోనూ అవతవకలు..జడ్పీటిసి, ఎంపిపి


మేడ్చల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్, జడ్పీసిఇఓ దేవసహాయంల దృశ్యం


జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జడ్పీటిసిలు,ఎంపిపిలు, కోఆప్షన్‌సభ్యులు, జిల్లా అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 23, ప్రభాతవార్త: మేడ్చల్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించినప్పటికీ స్థానికులకు ఇవ్వకుండ, గత ప్రభుత్వం స్థానికేతరులగ ఉన్న నగరవాసులకు ఇచ్చిందని దీంతో స్థానికులకు అన్యాయం జరిగిందని, స్థానికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లాలని జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిని, జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను జడ్పీలో జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు స్పందించి పరిశీలించి కేటాయింపులు, లబ్దిదారుల ఎంపికలపై ఆరా తీసి ప్రభుత్వంకు నివేధిస్తామని, ఇప్పటికే అలాట్‌మెంట్ జరిగినట్లు పరిశీలిస్తామని, ఇక నిర్మాణంలో ఉన్న వాటిలో నిబంధనల ప్రకారం పరిశీలించి ఈ విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తామని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా తొలిసారి సమావేశానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను చైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి, జడ్పీటిసిలు,ఎంపిపిలు,సిఇఓ,కోఆప్షన్‌సభ్యులు ఆయనను సన్మానించి అభినందించారు. దీనిలో పలు అంశాలపై వాడి వేడిగా చర్చలు జరిగాయి. రైతుబంధు ఎపుడు వస్తుందని 15వేలు చొప్పున ఎపుడు ఇస్తారని వైస్‌చైర్మన్ వెంకటేశ సభ దృష్టికి తీసుకరాగ వెంటనే జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిందని, త్వరలో ఇస్తుందని అయితే గత ప్రభుత్వం మాదిరిగ బీడు భూములకు, రాళ్ల రప్పలకు ఇవ్వదని, సాగు చేసే భూములకు రైతుబంధు ఇవ్వటానికి ప్రభుత్వం యోచిస్తుందని అనటంతో కొంత సేపు ఇరువురి మధ్య రసాభాసా జరిగింది. శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొంటూ శామీర్‌పేట ఆరోగ్యకేంద్రం ఇంతకు ప్రాధమిక ఆరోగ్యకేంద్రమా..సివిల్ హాస్పిటల్‌నా అర్ధం కాకుండ ఉందని అనటంతో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి స్పందిస్తూ శామీర్‌పేట ఆరోగ్యకేంద్రం పిహెచ్‌సిని వైద్యవిధాన పరిషత్‌లోకి వెళ్లిందని, అయితే డాక్టర్లు,స్టాఫ్ మాత్రం పిహెచ్‌సి వారే విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పూర్తి స్థాయిలో ఆరోగ్యసేవలు అందేలా వైద్యవిధాన పరిషత్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లాలని జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి జిల్లా వైద్యవిధాన పరిషత్ అధికారి డాక్టర్ కోట్యా నాయక్‌కు సూచించారు. పోస్టుమార్టం ఏర్పాటు, డాక్టర్ల,సిబ్బంది నియామకం కోసం ప్రభుత్వానికి నివేధించాలని ఆమె కోరటం జరిగింది. శామీర్‌పేట జడ్పీటిసి ఎం.అనితలాలయ్య పేర్కొంటూ గ్రామాల్లో బెల్టు షాపులను అరికట్టటానికి తగు చర్యలు తీసుకోవాలని సభలో చైర్మన్,కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. గ్రామాల్లో ఇంటి పన్నుల, గోదాముల పన్నుల వసూల్ విషయంలో, నిర్మాణాల విషయంలోనూ చార్జీలు అవతవకలు జరుగుతున్నట్లు ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, డి.ఎల్లుబాయిబాబులు సభ దృష్టికి తీసుకవచ్చారు. ఎదులాబాద్‌లో జిపిలో నిధుల దుర్వినియోగం జరిగినా విచారణ జరిగినా ఎలాంటి చర్యలు లేవని కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి కోరారు. నగర చేరువలో జిల్లా ఉన్నందున హర్టికల్చర్ హాబ్ ఏర్పాటుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, గతంలో ప్రతిపాదనలు కూడ చేయటం జరిగిందని చైర్మన్,కలెక్టర్ ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లాలని డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగ జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి కృషి జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఉండి సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నగరానికి జిల్లా చేరువలో ఉన్నందున మరింత అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులకు అధికారుల సహకరించాలని సూచించారు. గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల పాలన వారం రోజుల్లో రానుందని అన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్‌కు అధికారులు సహకరించటం జరుగుతుందని, 5మండలాలు మాత్రమే ఉన్నందున అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. హర్టికల్చర్ హాబ్ విషయంపై, గ్రామపంచాయతీలో పన్నుల వసూల్ పలు విషయాలపై తగు చర్యలు తీసుకుంటామని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల విషయంపై పరిశీలిస్తామని, ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లనున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలో పరిస్థితిని తెలుసుకోవటానికి తాను వచ్చాక తొలి సమావేశం జరుగుతున్నందున రావటం జరిగిందని కలెక్టర్ అన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో వారితో పాటు జడ్పీసిఇఓ దేవసహాయం, జడ్పీటిసిలు, ఎంపిపిలు,కోఆప్షన్‌సభ్యులు జహీర్,గౌస్, మరొకరు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గట్టుమైసమ్మజాతర బందోబస్తు, ట్రాఫిక్‌పై సమీక్ష


మునిసిపల్ కార్యాలయంలో జాతర బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఈనెల 28న జరిగే గట్టుమైసమ్మ జాతర బందోబస్తుపై మంగళవారం అధికారులు సమీక్షించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్, దేవాదాయ, పోలీస్, ట్రాఫిక్ విభాగం సిబ్బంది పాల్గొనగా పలు సూచనలు చేశారు. అనంతరం గట్టుమైసమ్మగుట్ట దేవస్థానాన్ని వారు సందర్శించి బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. ఆదివారం జరిగే గట్టుమైసమ్మ జాతరకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో తగిన బందోబస్తు కల్పించాలని నిర్ణయించారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు అధికారులకు ప్రత్యేక దర్శనంకు లైను ఏర్పాటు చేయాలని చైర్‌పర్సన్ సూచించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకొని ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలకు తగిన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి, ఎస్ఐ శేఖర్, కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.


గట్టుమైసమ్మగుట్ట దేవాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలి


ట్రాఫిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో ప్రసంగిస్తున్న చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు

శంకర్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ఎవరికి వారు భద్రంగా ఇంటికి చేరుకుంటారని, మిగిలిన వారికి కూడా ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నాడు ఆయన ట్రాఫిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అనుసరించి ప్రయాణించడం ప్రతి ఒక్కరికి మంచి దని అన్నారు. క్రమశిక్షణతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, ఎంతో మంది విలువైన ప్రాణాలు కాపాడుకోవచ్చునని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఎస్ఐలు పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి : డీఎల్పీఓ అనిత


రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పిఓ అనిత

ధారూరు,జనవరి 01, ప్రభాతవార్త: అన్ని గ్రామ పంచాయతీల్లో నూరుశాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని డివిజినల్ పంచాయితీ అధికారి అనిత తెలిపారు. మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ, ఇంటి పన్నులపై నూరుశాతం వసూలు చేయాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. అనంతరం మండల పరిధిలోని అంతారం గ్రామాన్ని సందర్శించి, పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్, అంతారం సర్పంచ్ నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త : 129 సూరారం డివిజన్‌లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పోరేటర్ సురేష్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, గాజుల రామారం మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి, సూరారం సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకట్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, రాఘవరెడ్డి, సాయిగౌడ్, గణేష్, లక్ష్మారెడ్డి, మల్లేష్, భాస్కర్, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీకి ఘన నివాళి



నేతాజీకి నివాళులు అర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

అడ్డగుట్ట, జనవరి 23 ప్రభాతవార్త: సాయుధ పోరాటంలో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. గౌరిశంకర్ యాదవ్ తెలిపారు. నేతాజీ 127వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ విగ్రహానికి ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ నేతలు నరహరి, గోపాలపురం ఎస్సై వేణుగోపాల్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ గంధం, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. **తుకారంగేట్‌లో..** తుకారంగేట్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్ర బోస్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యాక్రమంలో సతీష్, నాగేశ్వర్‌రావు, ఆర్‌డీ నాగేశ్, జయప్రసాద్, అల్లం విజయ్‌కుమార్, సత్యం, సునీల్, మధుసూధన్, అంథోని, రాజ్‌కుమార్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచిన విదార్థినిలకు గోల్డ్ మెడల్



మధురానగర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థినిలు కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ కనబరచడంతో అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : చదువుతో పాటు వారు ఎంచుకున్న రంగాలలో తగిన విధంగా ప్రోత్సాహం అందించినపుడే భవిష్యత్తులో రానించగలుగుతారని శ్రీనిధి విద్యాసంస్థల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. అశ్మిత కేలో ఇండియా ఉమెన్ కిక్‌బాక్సింగ్ పోటీల్లో మధురానగర్ శ్రీనిధి పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఇందుకుగాను పాఠశాలలో వారికి ప్రశంస పత్రాలతో పాటు ఘనంగా పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ సన్మానించారు. విద్యార్థులకు ఎప్పటిపుడు విద్యతో పాటు వారిలో ఉన్న ప్రతిభలను గుర్తించి అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు ఎప్పటికపుడు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రాజనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న హరీష్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట నందు మంగళవారం బిజెపి సీనియర్ నాయకులు మన్నే యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ హరీష్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యర సమరయోధుడు ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్‌మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రేమకుమార్, కార్పోరేటర్ మహేందర్, డాకయ్య, శేకర్‌గుప్తా, మనోహర్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

## 25న మల్టీపుల్ మైలోమా క్యాన్సర్ సర్వైవర్స్ అండ్ సపోర్టర్స్ సమ్మేళనం

**మైలోమా ఫ్రెండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ కన్వీనర్ టి.సుబ్రమ్మాణ్యమణి**

ముషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ సర్వైవర్స్ అండ్ సపోర్టర్స్ సమ్మేళనం ఈనెల 25న గచ్చిబౌలీలోని ఏఐజీ హాస్పటల్ నందు నిర్వహిస్తున్నట్లు మైలోమా ఫ్రెండ్స ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ కన్వీనర్ టి.సుబ్రహ్మణ్యమణి వెల్లడించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ తో బాధపడేవారు, ఈ వ్యాధిబారిన పడి కోలుకున్న వారు, వారికి అండగా నిలుస్తున్న కుటుంబసభ్యులకు ధైర్యం కలిగించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మల్టిపుల్ మైలోమా బాధితులు తీసుకోవల్సిన జాగ్రత్తలు, కాలానుగుణంగా వైద్యంలో వస్తున్న మార్పులు ప్రముఖ వైద్య నిపుణులు ఈ సమ్మేళనంలో తెలియచేస్తారని అన్నారు. ఈ సమ్మేళనంలో ట్రస్ట్ ఫౌండర్ మేవాడ దిలీప్ కుమార్, ఏఐజీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బాల సాహెబ్, డాక్టర్ వంశీ కృష్ణ, నిమ్స్ హాస్పటల్ నుండి డాక్టర్ సదాశివుడు, డాక్టర్ బాలా స్టాలిన్ చౌదరి, కిమ్స్ నుండి డాక్టర్ నరేందర్ కుమార్ వంటి వైద్య నిపుణులు ఈ సమ్మేళనంలో పాల్గొని, వారి అమూల్యమైన సందేశాలు అందిస్తారని తెలిపారు.

## గాంధీ ఆస్పత్రిని సందర్శించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్



జరుగుతున్న అభివృద్ధి పనులకోసం సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావును అడిగి తెలుసుకుంటున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కమిషనర్ కర్నాన్

సికింద్రాబాద్, జనవరి 23 ప్రభాతవార్తః ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ (ఎన్‌హెచ్‌ఎం), టీఎస్‌ఎం ఎస్ఐడీసీ డైరెక్టర్ కర్నాన్ మంగళవారం సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి భవనంలోని 8వ అంతస్తులో జరుగుతున్న స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్ ఫ్లాట్ సెంటర్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంసీహెచ్, ఐవీఎఫ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎలక్ట్రికల్ ఆగ్మెంటేషన్ పనులను కూడా పరిశీలించి వివరాల ను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన డ్రైనేజీ, మురుగునీటి కాలువల పనులకు సహకరించాలని గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు కోరారు. కమిషనర్ ఈఎండీని కూడా సందర్శించి ట్రామా కేర్ సెంటర్‌ను మెరుపర్చడానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో ఆర్‌ఎంఓలు, టీఎస్‌ఎంఎస్ఐడీసీ ఇంజనీర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అల్లాపూర్ ఏయి పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ బుధవారం 11కెవి గాయత్రినగర్ ఫీడర్(33/11కెవి బోరబండ ఎస్ఎస్) ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల వరకు గాయత్రినగర్, తులసీ నగర్ ప్రాంతాలు 11కెవి అల్లాపూర్ ఫీడర్(33/11కెవి అయ్యప్ప సొసైటీ ఎస్ఎస్)మధ్యాహ్నం 2:00గంటల నుంచి 4:00గంటలకు వరకు అల్లాపూర్ గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం హరిహర దేవాలయం ఫ్రెండ్స్ కాలనీ లక్ష్మీనగర్ ప్రాంతాలలో ఫీడర్ల మరమ్మత్తు, చెట్టుకొమ్మలను తొలగించేందుకు విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతున్నది కనుక ప్రజలు గమనించాలని విద్యుత్ శాఖ ఏయి కోరారు.

## వైభవంగా శ్రీరాముని పల్లకీసేవ



శ్రీరాముని పల్లకీ సేవలో పాల్గొన్న జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

హైదరాబాద్,, జనవరి 23, ప్రభాతవార్త: అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లోని మైసమ్మ దేవాలయంలో శ్రీరాముని పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కాగడాలతో, కాషాయ జెండాలతో, మహిళలు మంగళహారతులతో, బాణాసంచా కాలుస్తూ భక్తులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరసేవకుడు, జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ వందల ఏళ్ల నాటి హిందువుల కల రామ మందిరం అని, అది ఈనాడు మోదీ సంకల్పంతో నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎన్.రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సి.యాదవ్‌రెడ్డి, ఛైర్మన్ ఏ.రామాగౌడ్, వెల్ఫేర్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేష్‌గౌడ్, జి.సురేందర్, బి.వినోద్ కుమార్, సీహెచ్ ఇంద్రసేనా యాదవ్, పి.శ్రీహరిచారి, ఎన్.స్వామిగౌడ్, సత్యనారాయణ, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, అశోక్‌కుమార్, లక్ష్మీకాంత్‌గౌడ్, వై.కార్తీక్, పి.రామస్వామి పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,సంఘ సేవకులు అమృత కుమార్ జైన్

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఎస్ఎస్‌జిఎం హైస్కూల్ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఆశించిన రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.ఎస్ఎస్‌జిఎం హైస్కూల్ కరస్పాండెంట్ దీన్‌దయాల్ అగర్వాల్ మాట్లాడుతూ నేడు విద్యారంగంలో తీవ్ర పోటీ నెలకుందని,విద్యార్థులు నిరంతరం కష్టపడి చదవాలని కోరారు.వారి ్షకోత్సవం సందర్భంగా కుడా స్టేడియంలో మహా యజ ్ఞంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి నరేంద్ర కుమార్ గోయల్,సంఘసేవకులు అమృత్ కుమార్ జూన్,లతామా ఫౌండేషన్ అధ్యక్షు రాలు మాధవి లత,వస్త్రాల వ్యాపారి నర్సింగ్ దాస్ అగర్వాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత దయాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.యజ్ఞంలో పాల్గొన్న బ్రాహ్మణులను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## తప్పిపోయిన బాలుడు.. చేరదీసిన పోలీసులు



చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: 11 సంవత్సరాల వయస్సు గల ఒక బాలుడు చిక్కడపల్లి వీధుల్లో తప్పిపోయి తిరుగుతుండగా స్థానిక పోలీసుస్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది మంగళవారం స్టేషన్‌కు తీసుకువచ్చారు. పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఆ బాలుడి పేరు అడిగి తెలుసుకుని అతడిని చేరదీసి అప్యాయంగా పలుకరించి వివరాలు సేకరించారు. తన పేరు వేముల శివరాజ్(11) తను సారంగాపూర్ గ్రామానికి చెందిన సాయిరాజ్ కుమారుడి అని వివరించారు. చిక్కడపల్లి పోలీసుస్టేష న్ పరిధిలోని వివేక్‌నగర్ శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద తప్పిపోయి తిరుగుతున్న సమయంలో పెట్రోలింగ్ సిబ్బంది తీసుకుని రావడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరించారు. తెలిసిన వారు 8712660160 లేదా 8712661246 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## రాహుల్‌గాంధీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కాంగ్రెస్‌నేత వేణుగోపాల్‌స్వామి



ర్యాలీలో పాల్గొన్న వేణుగోపాలస్వామి తదితరులు

హైదరాబాద్, జనవరి 23,ప్రభాతవార్త: ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపై అస్సోంలో భారత్‌జోడో యాత్ర నిర్వహిస్తున్న సమయంలో చేసిన దాడి హేయమైనదని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, సిఏ వేణుగోపాల స్వామి అన్నారు. రాహుల్‌గాంధీపై జరిగిన దాడికి ,పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 1లో మంగళవారం నిర్వహించిన శాంతియుత ర్యాలీ, నిరసన కార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈసందర్భంగా జివికెవన్ అంబేద్కర్ విగ్రహం నుంచి సోమాజిగూడ రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్దఎత్తున కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాతనగరంలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారనంగా ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు దారుల్‌షిఫా,12 నుంచి 2 గంటలు వరకు పురానీహవేలీ,3 నుంచి 5 గంటలు వరకు జెహరా,3 నుంచి 5 గంటలు వరకు అలీజాకోట్ల ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అదికారులు తెలిపారు.10 నుంచి 12 గంటలు వరకు శారద కాలేజ్,12 నుంచి 2 గంటలు వరకు జంగమ్మెట్,1 నుంచి 3 గంటలు వరకు జంగమ్మెట్ ఏమిసి,3 నుంచి 5 గంటలు వరకు జహానుమా ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలియజేశారు.

## నిరంతర సాధనే కవిత్వానికి పదును

**ప్రముఖ రచయిత కందుకూరి శ్రీరాములు**

నాంపల్లి, జనవరి 23 ప్రభాతవార్త : సామాజిక చైతన్యం కవిత్వానికి చాలా ముఖ్యమని, నిరంతర సాధనతో శిల్పనైపుణ్యాన్ని సముపార్జించుకొని కవిత్వానికి పదును పెట్టుకోవాలని నవ కవులకు ప్రముఖ రచయిత కందుకూరి శ్రీరాములు సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు బొగ్గులకుంటలోని పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రఖ్యాత కవులు, రచయితలు, విమర్శకులు, పరిశోధకులు స్వీయజీవిత, సాహిత్య ప్రస్థానాలను వివరించే ప్రసంగాలపరంపర నేను నారచనలు కార్యక్రమంలో శ్రీరాములు మాట్లాడుతూ తనకు బాల్యంలోనే ఇందూరు భారతి సభ్యుడు బి.రాజేశ్వర్ సాహిత్యాభిరుచిని కలిగించారని, కవిత్వంలో ముందడుగు వేసేవిధంగా డా. నందిని సిధారెడ్డి ప్రోత్సాహం, డా. సినారె తమ పాఠాలతో పరవశింపజేసి సాహిత్యంపై అభినివేశం పెంచారని, మొక్కకు నీరుపోసినట్లు తనలోని కవిత్వాన్ని కె.శివారెడ్డి వికసింపజేశారని సవివరపరిచారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సిద్ధిపేట జిల్లా రావురూకలలో 1951లో జన్మించిన కందుకూరి శ్రీరాములు ఆధునిక తెలుగుకవుల్లో అగ్రశ్రేణికి చెందినవారని, పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

## టైపిస్ట్, స్టెనో ఉద్యోగాల పునరుద్ధరణకు కృషి

ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



మాట్లాడుతున్న బల్మూర్ వెంకట్ చిత్రంలో మసూద్ అలీ

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: సీఎం రేవంత్ రెడ్డి సహాయంతో టైపిస్ట్,స్టెనో ఉద్యోగాల పున రుద్ధరణకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హామినిచ్చారు. తెలంగాణ టైపిస్ట్ నిరుద్యోగుల సంఘం,తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం లాలాపేట్‌లోని నఫీజ్ గార్డెన్‌లో ఇటీవల ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌కు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆద్వర్యంలో భారీ గజమాలతో బల్మూర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ ఆద్వర్యంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైప్, షార్ట్‌హ్యాండ్ ఉద్యోగాలకు ఆటంకంగా మారిన జీఓ నెం.145ను తొలగించి పోస్టులను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోషాదికారి పి.శేఖర్, ప్రశాంత్, గిరీష్, శ్రీకాంత్, యస్వంత్, జి.రాములు, ప్రభాకర్‌చారి,నర్సి రెడ్డి, మోహన్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేడియల్ రోడ్డు ప్రారంభోత్సవం



వట్టినాగులపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే రేడియల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వట్టినాగులపల్లి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేస్తున్న రేడియల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పాల్గొన్నారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన ఈ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేడియల్ రోడ్డు పనుల కోసం అధికారులు పాత రోడ్డును తవ్వేసి వదిలేయడంతో వట్టినాగులపల్లి, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, ఖానాపూర్ ప్రాంతాలకు చెందని ప్రజలు నిత్యం నరకయాతన పడ్డారన్నారు. వర్షాకాలంలో గుంతలు ఎక్కడున్నాయో తెలియక వాటిలో పడి, బురదలో ఇరుక్కొని వాహనాలు స్లిప్ అయ్యి, అనేక మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల పాలయ్యారన్నారు. ఇక చలికాలం, వేసవి కాలంలో ముందు ఒక్క వాహనం వెళ్లినా దుమ్ము లేచి, వెనుక వచ్చే వాహనదారుల కళ్లల్లో పడి కూడా ప్రమాదాలు జరిగాయన్నారు. ప్రజలు, వాహనదారులు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గత సర్కారు హయాంలో మంత్రులు హరీష్‌రావ్, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. ఇన్నాళ్లకు అధికారులు స్పందించి ఈ రేడియల్ రోడ్డు పనులను ప్రారంభించడం శుభ పరిణామమని, వీలైనంత త్వరగా ఈ రోడ్డు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరామని రేఖ యాదగిరి తెలిపారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే ప్రయాణీకులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

## నిధులు కేటాయించి అభివృద్ధి పనులు



సుల్తాన్ నగర్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్ గూడ, జనవరి 23, ప్రభాతవార్త : నియోజక వర్గంలోని బస్తీల కాలనీల అభివృద్ధికి అవసరం అయ్యే విధంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ సుల్తాన్ నగర్‌లో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గం ప్రజలు మూడు సార్లు తనకు శాసన సభ్యునిగా అవకాశం కల్పించారని వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకునే భాధ్యత తనపై ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, నాయకులు జావేద్, ఎమ్‌డి మజర్, గంటా మల్లేష్, ఎమ్‌డి రహీమ్, ఫజల్, షౌకత్, రహీమ్, ఎమ్‌డి షరీఫ్, ఖైసర్, ఎమ్‌డి అజీమ్, సయ్యద్ రసూల్, సర్దార్, బాబ్జానీ, యాదగిరి, రామ్‌చందర్, రాము, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణ, ధారాసింగ్, నర్సింహా, జహంగీర్, రూపేష్, మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, ఉష, సక్కుభాయ్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నేరుగా బోర్డుల ద్వారానే వేతనాలు ఇవ్వాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్, నారాయణ

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో కార్మికులకు నేరుగా బోర్డుల ద్వారానే వేతనాలు అందే విధంగా జరిగే పోరాటాలకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని మాజీ మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హామీ ఇచ్చారు. మంగళవారం బిఆర్‌టియు అనుబంధ హెచ్‌ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్‌బి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వి.సంతోష్, రాజారత్నం, ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.మల్లారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, సంతోష్, ఆంజనేయులు, వాసు, బాలకృష్ణారెడ్డి, బాలరాజు, యాదగిరి, నరేందర్, వీరస్వామి, బాలాజీ, విజయ్, రమేశ్, విఘ్నేష్ పాల్గొన్నారు.



మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

జీడిమెట్ల, జనవరి 23, ప్రభాతవార్త : సూరారం ఎస్.వి ప్రణీత్‌రెడ్డి బాయ్స్ హాస్టల్లో ఉంటున్న ప్రసన్న (27) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు ఒరిస్సాకు చెందిన వాడని, జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దినసరి కూలీగా విధులు నిర్వహిస్తున్నాడు. రూమ్‌లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని, అతని ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పోలీసుల తెలిపారు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన కార్పొరేటర్



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. దశలవారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదరకమైన వాతావరణం కల్పిస్తామన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూజలు చేసిన ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త



బేగంబజార్, జనవరి 23 ప్రభాతవార్త: బేగంబజార్ డివిజన్ పరిధిలోని ఫీల్‌ఖానాలోని సీతారామ, లక్ష్మణ, హనమంత్ మందిరంలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త,టిడిపి సీనియర్ నాయకులు కెడి దినేష్‌లు పూజలు చేశారు.భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించడం ద్వారా గొప్ప సంస్కృతిని,సంప్రదాయాలను పరిరక్షించినట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీరామ చంద్రమూర్తి ఊరేగింపు



**యాచారం జనవరి23,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట గ్రామ గ్రామాన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా భక్తులు ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఊరేగింపులో మహిళలు మంగళహారతులతో స్వామివారికి కొబ్బరికాయ సమర్పించి ఘనంగా హారతి పలికారు. ఊరేగింపులో చిన్న పెద్ద ,మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,జోగిరెడ్డి,మాజీ సర్పంచ్ విజయ్ కుమార్,సుల్తాన్ కృష్ణ,వంగూరు సాయి,సామ సంతోష్,బాలరాజు,కొండాపురం లక్ష్మణ్,పంబాల శివాజీ ,పంతం సాయికిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు : వెంకటేశ్వర గౌడ్



సుద్దపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను అందజేస్తున్న ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు

**మాడ్గుల, జనవరి 23, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులని అందుకే వారిని బాధ్యతగా పెంచాలని ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం మాడ్గుల మండల సుద్దపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్లేట్లు, మైక్ సెట్, అంగన్వాడి విద్యార్థులకు చిన్న కుర్చీలు ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, లయన్ జూలూరి రమేష్, లయన్ శేఖర్ రెడ్డి కలిసి అందజేశారు. దాతలకు అంగన్వాడి కార్యకర్త, పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. లయన్ రాంరెడ్డి, లింగయ్య, చంద్రశేఖర్, బాలకృష్ణ, నర్సింహ్మా, ఎంపిటిపి వెంకటయ్య, ఉపసర్పంచ్ శేఖర్, పంచాయితీ కార్యదర్శి రవికుమార్ రెడ్డి, వార్డుల సభ్యులు సునీత తదితరులున్నారు.

## నూతన సిఐకు సన్మానం



సిఐ అంజనేయులుకు పూష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చి భాధ్యతలు స్వీకరించిన సిఐ అంజనేయులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సిఐ తోపాటు ఎస్ఐ మారయ్య, నాగరాజులను సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ అంజనేయులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు శాంతి భద్రతల విషయంలో పోలీసులతో సహకరించాలని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెటనే పోలీసులకు సహకరించాలని..ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలన్నారు. కలిసిన వారిలో మహ్మద్ ఇమ్రాన్, కొంకాని విజయ్ కుమార్, పావుడాల నగేష్, సల్మాన్, నరేష్, అయాన్ తదితరులున్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం





విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**షాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్ స్టేడియంలో మంటీసోరి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో తదితర క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పాఠశాల సీఈవో జార్జ్ థామస్, కరస్పాండెంట్ మహేష్ యాదవ్, రమేష్‌యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నూతన సలహాదారులను కలిసిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి





**షాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత వ్రంలో ప్రభుత్వ సలహాదారులుగా నూతనంగా ఎన్నుకోబడిన వేం నరేందర్‌రెడ్డి, మల్లు రవిని శ్రీ హర్కు వేణుగోపాల్‌ను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేతాజీ సుభాష్‌చంద్రబోసుకు ఘనంగా నివాళులు



.శామీర్‌పేటలో నేతాజీ సుభాష్‌చంద్రబోసు జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కెసిఆర్ సేవాధళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్,పాల్గొన్న నాయకులు



తూంకుంట మున్సిపాల్టీలోని పోతాయిపల్లిలో సుభాష్‌చంద్రబోసు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్‌చంద్రబోసు జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం శామీర్‌పేటలో సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకుని ఆయనతో పాటు పలువురు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించటానికి ఆంగ్లేయుల గుండెల్లో గుబులు పుట్టించిన యోధుడు సుభాష్‌చంద్రబోసు అని అన్నారు. పోరాటంలో యువతకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు నేతాజీ అని అన్నారు. దేశం ఔనత్యాన్ని చాటిన మహానీయుడు సుభాష్‌చంద్రబోసు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, సేవాదళ్ కమిటీ నాయకులు పి.నర్సింహ్మారెడ్డి, ఎండి నిస్సార్ ఆహ్మద్‌ఖాన్, సాఖిబ్, తదితరులు పాల్గొన్నారు.

..తూంకుంట మున్సిపాల్టీలోని పోతాయిపల్లి గ్రామంలో సుభాష్‌చంద్రబోసు జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుభాష్‌చంద్రబోసు సేవలను వారు స్మరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు టి.మురలీగౌడ్, దర్శన్‌గౌడ్, జి.మోహన్‌రెడ్డి,పి.లక్ష్మీనారాయణ, రాంచందర్‌యాదవ్, ఆర్.భరత్‌సింగ్, బల్వంతరెడ్డిపాల్గొన్నారు.

# అయోధ్య కరసేవకులకు నాయకుల సన్మానం



కొండాపూర్‌లో అమరుల స్థూపానికి నివాళులు అర్పించి కరసేవకులను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:** అయోధ్యలో కరసేవకులు తమ కుటుంబాలను వదిలి ప్రాణాలకు తెగించి బాబ్రీ మసీదును కూల్చివేశారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని అమరవీరుల స్థూపానికి బిజెపి నాయకులు పూజలు చేసి నివాళులు అర్పించారు. అయోధ్యలో శ్రీబాలరాముని ప్రాణప్రతిష్ట చేసిన సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలోని కరసేవలను పిలిచి ఎంపిపి వైఎస్ఆర్, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో వారికి సన్మానాలు చేశారు. అయోధ్యలో రామ మందిరాన్ని కూల్చివేసిన మొఘల్ చక్రవర్తి బాబర్ గుమ్మటాలను నిర్మించారని, 1992 డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా రామజకరసేవకులు వచ్చి బాబ్రీ మసీదును కూల్చివేశారని పోలీస్ కాల్పుల్లో ఎంతోమంది రామసేవకులు ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. రామజన్మభూమి విముక్తి కోసం వందల సంవత్సరాల పోరాటం జరిగిందని 2019 లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శ్రీరాములు అయోధ్య జన్మభూమి స్థలం భవ్యమందిరం నిర్మాణం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా బాలరామునికి ప్రాణప్రతిష్ట చేశారని ఆయన పేర్కొన్నారు. దేశప్రజల కల నెరవేరిన సందర్భంగా కరసేవకులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఎంపిపి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్, రాష్ట్ర, జిల్లా నాయకులు రామోజీ, అంజనేయులు, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీరాములు, నర్సింహ్మా, మచ్చేందర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహానేత నేత సుభాష్‌చంద్రబోస్

### బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్

**హుస్నాబాద్, జనవరి 23,ప్రభాతవార్త :** భారతదేశాన్ని హస్తగదం చేసు కుని పాలించిన ఆంగ్లేయులకు వెన్నులో వణుకుపట్టించిన మహానాయకులు సుభాష్‌చంద్రబోస్ అని స్వాతంత్ర్యంకోసం గాంధీ పోరాటం కుడి భజమైతే సుభాష్‌చంద్రబోస్ ఎడమభుజంలా ఉన్నాడని ఈ పోరాటంలో దేశం కోసం ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసిన మహాధీరుడని బిసి సంక్షేమ సంఘం కన్వీ నర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ కీర్తించారు. ఈ మహానేత జయంతి రోజున కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాల్సి ఉన్నా ప్రకటించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. బోస్‌ను అన్ని పార్టీలు రాజకీయ కోణం లోనే చూసాయని చెబుతూ భారత కరెన్సీ పైనా కనీసం ఆయన ఫొటోను ముద్రించలేదని మండిపడ్డారు. పార్టీన్ని చిత్తశుద్దితో ఉంటూ ఐకమత్యంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దేశంలోని ఒక్క రాష్ట్రానికైనా బోస్ పేరును పెట్టాలని ఆయన సూచిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఎస్పీ నియోజవర్గ ఇంచార్జి ఎనగందుల శంకర్, రైతు సంఘం నాయ కులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, కవ్వ రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కన్నోజు చొక్కాచారి, నాయకులు పోలోజు రవీందర్, కనకం వెంకట్, శరత్ పాల్గొన్నారు.

## అక్కన్నపేటలోనే మండల వనరుల కేంద్రం..

**అక్కన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకూ ఉపయోగపడేలా ఇక నుండి అక్కన్నపేటలోనే మండల వన రుల కేంద్రం ఏర్పాటుచేసినట్లు మండల విద్యాధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి తెలిపారు.అక్కన్నపేట మండలం ఆవిర్భవించిన అనంతరం సొంత భవనం ఏర్పాటుచేసి రెండేళ్లు పూర్తయినా ఇంతవరకు సిబ్బందిని నియమించయక పోవడంతో పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.దీంతో ఒకడుగు ముందుకు వేసిన మండల విద్యాధికారి సొంత ఖర్చులతో కార్యాలయాన్ని ప్రారంభించి సిబ్బందిని నియమించుకున్నారు. సిబ్బందిగా తనతోపాటు ప్రధాన ఉపాధ్యా యులు చంద్రశేఖర్, కనకయ్య, రంగానాయక్‌లను నియమించుకున్నారు,

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

**హుస్నాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** జరగనున్న పార్ల మెంట్ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పార్లమెంట్ స్థానంలో అత్యధిక మెజారిటీతో బిజెపి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవరెడ్డి, గుజ్జ సత్యనారాయణరావు జోస్యం చెప్పారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అధ్యక్షతన నిర్వహించగా వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి కౌన్సిల్‌మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, అసెంబ్లీ కోకన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, దొడ్డిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

**జోగిపేట, జనవరి 23, ప్రభాతవార్త:** జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కాయకల్ప అధికారుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిని పూర్తిగా పరిశీలించారు. ఆసుపత్రి లోపల, వెలుపల పారిశుధ్యాన్ని వారు పరిశీలించారు.అనంతరం రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న సేవలు, చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం రెండు విడత లుగా తనిఖీలు చేయటం జరుగుతుందని, ఒకసారి పరిశుభ్రత, సేవలపై మరోసారి ఎక్స్‌టర్నల్‌గా బృందాలు తనిఖీ చేస్తాయని వారు తెలపారు. తనిఖీల్లో ఎక్కువమార్కులు వచ్చిన ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారిణికి సన్మానం

**రామచంద్రాపురం, జనవరి 23, ప్రభాతవార్త:** ఈ నెల 21, 22వ తారీఖులలో హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్ లీగ్‌లో క్రియేటివ్ వెపన్ (కత్తి సాము)లో బంగారు పథకం సాధించిన క్రీడాకారిణి లంబు చేతన శ్రీవల్లిని భారతీ నగర్ కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోఇన మ్యాక్ సొసైటీ కాలనీకి చెందిన లంబు చేతన శ్రీవల్లి కత్తి ఆములో బంగారు పథకం సాధించి కాలనీ పేరు ప్రతిష్టతలను తీసుకురావడం అభినందనీయమని కార్పోరేటర్ కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, యాదగిరి, లావణ్య పాల్గొన్నారు.

## అయోధ్యలో రామోత్సవం మహా అద్భుతం

**శివ్వంపేట, జనవరి23 ప్రభాతవార్త** దేశం మొత్తంలోని ప్రజలంతా చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో శ్రీరాముడిని ప్రస్తుతం ప్రతిష్టించడం గొప్ప పరిణామమని ప్రముఖ వ్యాపారవేత్త, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తన భక్తి భావంతో మంగళవారం మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. జగమంతా రామమయంతో ఈ పరిణామం జరగడం ప్రతి ఒక్కరికీ శుభ పరిణామమని అన్నారు. అయోధ్యలో నెలకొల్పిన బాల రాముడు ప్రస్తుత తరుణంలో అందరికీ దర్శనం కలగడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావిస్తున్నారని ఆయన అన్నారు. జగమంతా రామోత్సవం దేశ స్థాయిలో జరుపుకోవడం అదృష్టమన్నారు. అయోధ్యలో రామోత్సవం జరుగుతున్న సందర్భంగా తమ ప్రాంతంలో కూడా స్థానిక కోదండ రామస్వామికి మహిళలంతా మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న విషయాన్ని మహేష్‌గుప్త గుర్తు చేశారు. తమ మండలంలోని దేవాలయాల అభివృద్ధికి భక్తిభావంతో తాను కూడా పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా గొప్ప భక్తి తాత్పరుడని మహేష్‌గుప్త కొనియాడారు. తాను దేవుళ్లకు అందిస్తున్న సంకల్పమే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.

## గిరిజన బాలుర పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు

**కౌడిపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:** గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలం గాణ రాష్ట్ర గిరిజన జన సమితి అధ్యక్షులు వినోద్‌నాయక్ అన్నారు. మంగళ వారం ఆయన గురుకుల కళశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అంతేగాక వంట గదిలో వ్యర్థ పదార్థాలను పడేస్తు న్నారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులు అపరిశుభ్రంగా ఉండ టంతో అనారోగ్యం పాలవుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. ఈ విషయ మైన ప్రిన్సిపాల్ సునీత దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నాతాధికారులు గురుకుల కళశాలను తనిఖీచేసి వంటచేసే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసు కుంటూ, మరుగుదొడ్లు, స్నానపు గదులను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు .కార్యక్రమంలో శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## నేషనల్ ఐకాన్ సుభాస్ చంద్రబోస్

**చిన్నశంకరంపేట, జనవరి 23,ప్రభాతవార్త:** స్వతంత్ర భారతవని సాధన దిశగా వేసిన సాహసోపేత అడుగులు చంద్రబోస్‌ను నేషనల్ ఐకాన్‌గా నిలి పాయని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. మంగళవారం సుభాష్‌చంద్రబోస్ జయంతీ వేడుకలను పురస్కరించుకొని చిన్నశంకరంపేట లో యువజన సంఘం నాయకులతో కలిసి ఆయన చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం శ్రీ సాయి విద్యాలయం పాఠశాల విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వేశాదారణ దరించి పట్టణ పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయుడు మల్లిఖార్జున్, ఈవో సంతోష్, వెంకన్న యువజన సంఘం నాయకులు రాజు, బాలక్రిష్ణ, శంకర్‌లు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలి

**చిన్నశంకరంపేట, జనవరి 23,ప్రభాతవార్త:** గణతంత్ర్య దినోత్సవ వేడుక ల్లో జాతీయ జెండా ఆవిష్కణ గద్దె వద్ద అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం చిన్నశంకరంపేటలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మన్నన్‌కు,ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో గిరిధర్‌రెడ్డిలకు వినతి పత్రం అందించారు. రాజ్యాంగ నిర్మాత భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అయిన అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు స్వామి, రాష్ట్ర నాయకులు మురళి, విజయ్ పాల్గొన్నారు.

## పశువుల సంరక్షణకు పూర్తి సహకారం అందిస్తాం

### -శివ్వంపేట పశు వైద్యాధికారి సంధ్యారాణి

**శివ్వంపేట, జనవరి23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గల పశువుల సంరక్షణార్థం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి సహకారం అందించడానికి విధులు నిర్వహిస్తామని స్థానిక పశు వైద్యాధికారి జె. సంధ్యారాణి అన్నారు. మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామంలో గోపాలమిత్ర ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డాక్టర్ సంధ్యారాణి పశువుల యజమానులతో మాట్లాడారు. పశువులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పశువులకు గర్భధారణ పరీక్షలు చేయడంతో పాటు 26 పశువు లకు గర్భధారణ ఇంజక్షన్లు, నాలుగు దూడలకు నట్టల నివారణ మందులు అందజేయడం జరిగిందన్నారు. దాంతో పాటు 18 జనరల్ కేసులు, 14 పశువులకు చికిత్సలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సత్యనారాయణ, సర్పంచి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** వచ్చే పార్లమెంటు సమావేశాలలో పంటల మద్దతు ధర(ఎంఎస్‌పి) చట్ట బద్దతను కల్పించాలని ఫెడరేషన్ అఫ్ ఫార్మర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడీల భైరవరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య సమావేశంలో అయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. వడ్డీలేని పంట రుణాలను రైతులకు అందించాలన్నారు. రైతుల పండించే ఏ పంటకైనా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఎంఎస్ స్వామినాథన్ సిపార్సులను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో రాంచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



తనిఖీలు చేస్తున్న పోలీసులు

**కొత్తూర్, జనవరి 23, ప్రభాతవార్త :** మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని కొత్తూర్ ఇన్స్పెక్టర్ నర్సింహరావు అన్నారు. మంగళవారం కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పాన్ డబ్బాలు, కిరాణా దుకాణాలలో ఇన్స్పెక్టర్ నర్సింహరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటా్లడుతూ... .నిషేదిత మత్తు పదార్థాలు వ్యతిరేకించడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్ర మంలో ఎస్సైలు జి.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, కానిస్టేబుల్స్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎఇ

**శామీర్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త** శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ పరిధిలోని బొమ్మరాసిపేట్ ఫీడర్, దేవరయాంజాల్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు సహకరించాలని శామీర్‌పేట విద్యుత్ ఎఇ సురేందర్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండల పరిధిలోని బొమ్మరాసిపేట్ విద్యుత్ 33/11సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్‌లో ఇబ్బందిగ ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటం జరుగుతుందని విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందన్నారు. అదే విధంగ దేవరయాంజాల్ విద్యుత్ 33కెవి ఫీడర్‌లోనూ ఆయా చోట్ల విద్యుత్ మరమ్మతు పనుల కారణంగ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు. దీంతో బొమ్మరాసిపేట్, పొన్నాల్, బాబగూడ ప్రాంతాల్లో వ్యవసాయ కనెక్షన్స్‌కు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

## నేటి ఓటమి రేపటి విజయానికి నాంది : మాజీ ఎమ్మెల్యే

**కొందుర్గు, జనవరి 23,** (ప్రభాతవార్త) : క్రీడల్లో నేడు ఓటమి పొందిన వారు రేపట్టి విజయానికి నాంది అవుతుందని అందుకు గాను క్రీడాకారులు పట్టు వదలని విక్రమార్కుడిలాగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పేరుమళ్ల మైదానములో గత 15 రోజులుగా కేపీఎల్ ఆర్గనైజింగ్ కమిటీ వారు నిర్వహిస్తున్న కేపీఎల్ కొందుర్గు ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -4 ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతగా నిలిచిన ముంబాయి ఇండియన్స్, రన్నర్‌గా నిలిచిన డిల్లీ కాపిటల్స్ జట్లలకు మెమోంటోలను, చెక్కును అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండల బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బోడంపల్లి రవీందర్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, దర్గా నర్సింహులు, బోరిగ నరేందర్, రెడ్డి నర్సింహులు, ఎండీ షబ్బీర్, కారుకొండ యాదగిరి, పేరుమళ్ల చంద్రశేఖర్, సున్నాల శ్రీనివాస్, నిర్వహకులు చిన్న రాజుగౌడ్, ఎం.డి. నైఫ్‌ల్లాఖాన్,, ప్రశాంత్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రంగోలి,వ్యాసరచన పోటీలు



విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న తహసీల్దార్ మహమూద్ అలీ, తదితరులు.

**మహేశ్వరం,జనవరి 23 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని మహేశ్వరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రంగోలి, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. రంగోలి పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులకు మొదటి బహుమతి వర్ష గ్రూప్(9వ తరగతి),తృతీయ స్థానం కావ్య గ్రూపు(7వ తరగతి), ప్రత్యేక బహుమతి అక్ష(8వ తరగతి), ద్వితీయ స్థానం పి.మహేశ్వరి(జడ్పిహెచ్ఎస్ తుక్కుగూడ) గెలుపొందడం జరిగింది. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి ఎ.అఖిల్(జడ్పిహెచ్ఎస్ మహేశ్వరం) ద్వితీయ స్థానం అక్షరలక్ష్మి(9వ తరగతి మోడల్ స్కూల్),తృతీయ స్థానం సిహెచ్.చిన్నారి(జడ్పిహెచ్ఎస్ బాలికలు మహేశ్వరం), ప్రత్యేక బహుమతి ఎ.సౌమ్య గెలుపొందారు. అనంతరం విద్యార్థులకు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను మండల తహసీల్దార్ మహమూద్ అలీ, మండల విద్యాధికారి కృష్ణయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్, జడ్పిహెచ్ఎస్ ప్రధానో పాధ్యాయురాలు శంకరయ్య, ఉపాధ్యాయులు సందర్శించి విద్యార్థులను అభినందించారు.

# వ్యవసాయ పొలంలో రైతు మృతి

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవారత:** మూర్చవ్యాధితో వ్యవసాయ పొలంలోనే పడి రైతులు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని గాజులగూడెంలో జరిగింది. ఎఎస్ఐ సంగన్న కథనం ప్రకారం... గాజులగూడెం గ్రామానికి చెందిన నాయికోటి లక్ష్మయ్య (37) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని సాకుతున్నాడన్నారు. మంగళవారం పొలానికి వెళ్లి పనులు చేసుకుంటున్న తరుణంలో మూర్ఛ వచ్చి నీలి కాల్వలో పడి ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసలు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ సంగన్న వివరించారు.

## పైపులను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**కంది, జనవరి 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్తి అయిన నీటిని సరఫరా చేసే పివిసి పైపులను ధ్వంసం మండలంలోని ఎద్దుమైలారం గ్రామానికి చెందిన దేవునూరి జయకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఇంద్రకరణ్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... 22న సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఎద్దుమైలారం గ్రామానికి తాగునీరు సరఫరాచేసే పివిసి పైపులను ధ్వంసం చేశాడన్నారు. పంచాయతీ కార్యదర్శి పద్మదాసుల శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## బొలేరో వాహనం బోల్తా...

### వ్యక్తికి గాయాలు

**అల్లాదుర్గం, జనవరి 23, ప్రభాతవార్త:** నారాయఖేడ్ నుంచి అల్లాదుర్గం వస్తున్న బొలేరో వాహనం అదుపుతప్పి బోల్తాపడిన సంటనలో ఓ వ్యక్తి గాయాలకు గురైన సంఘటన మంగళవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... 161వ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జాము హైదరాబాద్ నుంచి స్టీల్‌లోడ్‌తో నారాయణఖేడ్‌కు వెళ్లి కొంతస్టీల్‌ను అన్‌లోడ్ చేసి అల్లాదుర్గంలో అన్‌లోడ్ చేసేందుకు వస్తున్న క్రమంలో రాంపూర్ గ్రామ శివారులో బొలేరోవాహనం అదుపు తప్పి బోల్తా పడిందన్నారు. బొలేరో వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే మన సమస్యలకు పరిష్కారం

### - మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



గోవిందాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి, జనవరి 23, ప్రభాతవార్త;**

చేవేళ్ళ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే మన సమస్యలు పరిష్కరం అవుతాయని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్నారు. మంగళవారం నాడు మోమిన్‌పేట్ మండల పరిధిలోని గోవిందాపూర్, ఎన్కెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్ని అయన మాట్లాడారు. గ్రామాలల్లో ప్రతి కార్యకర్త కష్టపడి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపొందే దీషగా కృషి చేయాలని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గోన్నారు

**ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

అయోధ్యలో శ్రీరామ జన్మ మందిర్‌లో శ్రీబాల రాముని రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరిగిన సందర్భంగా మంగళవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## చదువుకున్న ప్రతి ఒక్కరూ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి




బాలుర ఉన్నత పాఠశాలకు నగదు బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు.

**కుల్కచర్ల జనవరి 23, ప్రభాతవార్త :**

చదువుకుని ఉన్నత స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ తమ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని 2000-2001 పూర్వ విద్యార్థి చెదురుపల్లి శ్రీనివాస్‌గౌడ్, సిఆర్‌పి కృష్ణయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కంద్రంలోని వివిధ పాఠశాలలకు రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహిస్తున్న గేమ్స్‌కు బహుమతులకు గాను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు మాకు ఉన్నతమైన విద్యను భోదించారని వారి భోదనలే మా ఉన్నతికి మార్గదర్శకాలని తెలిపారు. పేద విద్యార్థులకు సహాయం అందించడమే లక్ష్యంగా స్నేహితులం ఏకమై మరింత సహాయం అందించేందుకు కృషి చేస్థామని తెలిపారు. జడ్‌పిహెచ్‌ఎస్(బాలురు)ఉన్నత పాఠశాలకు గాను 5000రూపాయలు, జడ్‌పిహెచ్‌ఎస్(బాలికలు) పాఠశాలకు గాను 4000 రూపాయలు, ప్రాథమిక పాఠశాలకు గాను 2000 రూపాయలు, బాలుర ఉన్నత పాఠశాలలో ప్రయివేట్ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్యకు 1000 రూపాయలు బహుమలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగని అంజి, జె. విఠల్, వి. మహిపాల్, మాలె చెన్నకేశవులుగౌడ్, హబీబ్ మరియు మిత్రబృందం, పాఠశాలల అద్యాక బృందం పాల్గొన్నారు.

## ట్రెస్సా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



ట్రెస్సా నూతన డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో మంగళవారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో అమరేందర్, అసోసియేషన్ నాయకులు, రెవిన్యూ శాఖ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## టియూటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**చేవెళ్ల, జనవరి 23 ప్రభాతవార్త :**

చేవెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత(బాలికల) పాఠశాలలో టియూటిఎఫ్ మండల శాఖ నూతన క్యాలెండర్‌ను ఎంఈవో సయ్యద్ అక్బర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉపాధ్యాయులు పాఠశాలలో సమస్యలు లేకుండా చూసుకుని మంచి విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె. దయానందం, ఎం. శివానందం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, జిల్లా కార్యదర్శి అంజయ్య, మొగులయ్య, మండల గౌరవ అధ్యక్షులు శంకరయ్య, ముఖ్య సలహాదారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్. లక్ష్మి, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీరత్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహరున్నిసా, ఉపాధ్యాయులు షహజాది, మమత, సుధా, సునీత, సుమిత్ర, శ్రీలక్ష్మి, పద్మ, రాగవల్లి, రంగయ్య, శైలజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



టియూటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో సయ్యద్ అక్బర్. తదితరులు. .

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

### -గౌడవెల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

**మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త ః**

గ్రామాలు అభివృద్ధి సాదించినప్పుడే దేశం పురోగమనంలో పయనిస్తుందని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం, పోస్టాఫీష్ భవణంతో పాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు, జాయతీ నేతల విగ్రహల ఆవిష్కరణలు మంగళవారం జడ్పీ చైర్మన్ చేతు మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎప్పిటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో కొలువు దీరిన నూతన ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు ప్రజా పాలనను కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. గౌడవెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిని పంచాయతీ పాలకవర్గ కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ ఎంపిపి నర్సింహగౌడ్, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు, ఎంపిడిఓ పద్మావతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, నాయకులు గోపాల్, భగవాన్ దాస్, వినోద్ పాల్గొన్నారు.



గౌడవెల్లి గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

# దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

### -దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో కడా అధికారికి వినతి

**కొడంగల్, జనవరి 23ప్రభాతవార్త**

దళిత బంధు నిధులను తక్షణమే లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తు దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, కోస్గీ దస్తప్ప, యూ. రమేష్‌బాబు తదితరులు కోరారు. దళితబంధు సాధన సమితి జిల్లా కమిటీ పిలుపు మేరకు మంగళవారం దళితబంధు సాధన సమితి, అంబేద్కర్ యువజన సంఘాల అద్వర్యంలో కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అధారిటీ(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ పా ఒడు తదితరులకు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వం దళితబంధు పథకం ప్రొసిడింగ్, ఐడి, దళిత బంధు అకౌంట్‌లు పూర్తి కావడంతో పాటు చివరి దశలో ఉన్న దళిత బంధు లబ్దిదారులు నిధులను వెంటనే విడుదల చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. గత 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో 98శాతం దళిత కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని విషయాన్ని గుర్తించి ఈ యొక్క పైలెట్ ప్రాజెక్టును కొనసాగించి వెంటనే నిధుల విడుదల చేయాలని అధికారులకు అందించిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులతు దత్తు, రావులపల్లి హనుమంతు, శ్రీనివాస్, నరసింహులు, విజయ్, శామప్ప, అన్నారం అంజి, ఇండాపూర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కడా అధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

# పంచాయతీల అభివృద్ధే దేశ అభివృద్ధి :ఎమ్మెల్యే రామ్‌మోహన్‌రెడ్డి



గ్రామ పంచాయతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టి. రామ్‌మోహన్‌రెడ్డి

**కుల్కచర్ల జనవరి 23;ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుపడుతుందని పరిగి ఎమ్మెల్యే టి. రామ్‌మోహన్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతి భవనాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ సొంత భవనాలు కలిగే విదంగా కృషి చేస్థామని తెలిపారు. పంచాయతి పాలకులు ప్రజలకు అండదండలుగా ఉండాలని అధికారం ప్రజలు ఇచ్చిందేనని వారి అవసరాలను తీరుస్తూ సహకారాలను అందించాలని తెలిపారు. అనంతరం పంచాయతి సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి, ఎంపిపి సత్యమ్మ, ఎంపిడిఒ నాగవేణి, పంచాయతి కార్యదర్శి శావుకు సంతోష్‌కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ఎంఇఒ అబీబ్ అహ్మద్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భీంభాస్కర్, షర్ఫుద్దిన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దత్తత పిల్లలను సొంత పిల్లల్లా చూసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



దత్తత ధృవ పత్రాలను పెంపుడు తల్లిదండ్రులకు అందజేస్తున్న కలెక్టర్

**వికారాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

దత్తత ద్వారా తీసుకున్న పిల్లల పాలన బాగా చూసుకొని వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహ ద్వారా నిర్వహించిన దత్తత కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దంపతులకు పిల్లలను దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధంగా దత్తత తీసుకున్న పిల్లల పాలనతో పాటు వారికి మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నారు. పిల్లలు ఇద్దరి సంపద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, శిశుగృహ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులకు చెప్పులు, కిట్స్ ను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జనవరి23, ప్రభాతవార్తః**

విద్యార్దులు ఉన్నత చదువులు చదవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్‌లలో విశ్వసి సంగతి ఆద్వర్యంలో చెప్పులు, మ్యాట్స్ పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్దులకు చక్కటి విద్యతో పాటు, మద్యాహ్న బోజనం, యూనిఫాంలను కూడా ప్రభుత్వమే ఉచితంగా ఇచ్చి చదువు నేర్పుతుందని దీనిని ప్రతి విద్యార్ది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రైమరీ స్కూల్‌లో 324 మంది విద్యార్దులకు, జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 900 మంది విద్యార్దులకు కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్, వైస్ చైర్మన్ బండారి మల్లేష్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, జిల్లా పరిషత్ ప్రధానోపాద్యాయులు తిరుపతిరెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాద్యాయులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా పామెన జ్యోతిభీంభరత్



పామెన జ్యోతిభీంభరత్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షురాలు జయమ్మ

**షాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పామెన జ్యోతిభీంభరత్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ తెలిపారు. మంగళవారం నగరంలోని గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో షాబాద్ మండలం నరెడ్లగూడ గ్రామానికి చెందిన పామెన జ్యోతిభీంభరత్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిదని, మహిళల సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తున్నారు. దశలవారిగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ శంకర్‌పల్లి మండల అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ అధ్యక్షురాలు సింధూజ, మొయినాబాద్ మండల అధ్యక్షురాలు కావ్య పాల్గొన్నారు.

**5నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం....**

**షాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :**

5నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవాచ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు.

## యాచారంలో బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ప్లాన్ సమావేశం



సమావేశంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మీ

**యాచారం జనవరి23, ప్రభాతవార్త :**

యాచారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష అధ్యక్షతన బ్లాక్ పంచాయతీ అభివృద్ధి 2024-25 గాను మంగళవారం ఉదయం బిపి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళిక తొమ్మిది అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ప్రణాళిక సిద్ధం కావాలని ఎంపిటిసిలకు సూచన చేసినట్లు ఎంపిపి , ఎంపిడివో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు, సర్పంచ్‌లు, ఎంపిడివో, ఎంఆర్ఓ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తక్కలపల్లిలో వికాసి భారత్



కార్యక్రమంలో తక్కలపల్లి సర్పంచ్, వైద్యాధికారులు బ్యాంకు మేనేజర్లు,

**యాచారం జనవరి23, ప్రభాతవార్త :**

యాచారం మండల పరిధిలోని తక్కల్లపల్లి గ్రామంలో సర్పంచ్ కంబాలపల్లి సంతోషా రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వికాసి భారత్ ప్రోగ్రాం గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పేదల సంక్షేమం కోసం జరిగే లాభాలు ప్రజలు వివరించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియా బ్లాక్ మేనేజర్ వివేక్, ఉమాకాంత్, హెల్త్ డిపార్ట్‌మెంట్ పల్లె డాక్టర్లు, పాల్గొన్నారు.

## నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మొయినాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:**

లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈ నెల 24 బుధవారం నాడు నక్కపల్లి ఫీడర్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మొయినాబాద్ ఆపరేషన్స్ ఏఈ బానోత్ హము ఒక ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి, ఎత్బార్ పల్లి ప్రాంతాల్లో ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాకం కలుగుతుందని ఆయన పేర్యొన్నారు. ఈ రెండు ప్రాంతాల్లోని అన్ని ఫాంహౌస్‌లకు కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహక రించాలని కోరారు




నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు.



చంద్రబోస్ చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్,



పెద్ద మంగళారంలో ఘనంగా నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



మేడ్చల్ పట్టణంలోని నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు



కీసరలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా బిజేవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి

# పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

**తాండూరులో**

**తాండూరు, జనవరి 23, ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్యం సాధనలో కీలక భూమిక పోషించిన స్వాతంత్ర్య పోరాట యోదుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని టిజేఎస్ ఫ్లోర్ లీడర్, తెలంగాణ ఉద్యమకారుడు సోమశేఖర్, పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌లు అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నేతాజి యూత్ క్లబ్, టిజేఎస్, బిజెపి, జనచైతన్య యువజన సంఘాలతో పాటు వివిద పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పట్టణంలోని శాంత్‌మహాల్ చౌరస్తాలో ఉన్న నేతాజీ విగ్రహానికి వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విధ్యార్థులు సుబాష్ చంద్రబోస్ వేషదారణలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చేసిన పోరాటాలను కళ్లకు కట్టినట్టుగా కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ నాయకులు గౌరీ శంకర్, సందీప్, వెంకటయ్య, ఆదిత్య, రాజశేఖర్, కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్, కరస్పాండెంట్ సతీష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**మోమిన్‌పేట్ మండలంలో**

**కోట్‌పల్లి, జనవరి 23, ప్రభాతవార్త;** నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్నారు. మంగళవారం నాడు మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలో సందర్భంగా అయన చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలో మంగళవారం నాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కోట్ల నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ కోట్ల నరోత్తం రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవ మరువలేనిదని అన్నారు. నేటి యువత బోస్ ఆశయాలను అలవర్చుకుని ముందు కెళ్లాలని అన్నారు. ఏ లక్ష్యం కోసం ఆయన పోరాటం చేశారో, అది సాధించే వరకు వదిలిపెట్టరని, అటువంటి మహానుభావుడిని మనం తలచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సుభాష్ చంద్రబోస్ పేరు చెపితే ఆనాటి బ్రిటీషర్లకు చెమటలు పట్టేవని అన్నారు. నేటి యువత బోస్ అడుగుజాడల్లో నడవాలని, దేశంపై భక్తిని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు ప్రభాకర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రంగారెడ్డి, క్రిష్ణ, రాజు, కరికే పాండు, శ్రీశైలం, గ్రామ పెద్దలు మల్లారెడ్డి, రాజిరెడ్డి, నారాయణ్‌రెడ్డి, రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మండలంలో..**

**మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త ః** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడ్చల్ పాఠశాలలోని ఎన్‌సీసీ విద్యా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ స్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**కీసరలో...**

**కీసర, జనవరి23, ప్రభాతవార్తః** నేతాజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తి అని మేడ్చల్ జిల్లా బిజేవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమాన్ని నడిపించిన మహనేతలేందరో ఉన్నారు కానీ సుభాష్ పేరులోనే నేతాజీ ఒక భాగమై పోయిందన్నారు. తన తండ్రి ఒత్తిడిపై ఇండియన్ సివిల్ సర్వీస్ (ఐసిఎస్) పరీక్ష రాసి నాలుగో ర్యాంకు తెచ్చుకున్న దానిని వదులుకుని స్వాతంత్ర్య పోరాటంలోకి దూకిన బోస్ స్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తి కలిగించే అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కుడు రమేష్, క్రిష్ణారెడ్డి, చుక్కుడు సత్యనారాయణ, అంజి, శీలం మల్లేష్, మిట్టపల్లి సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.